# సిబిఐటిలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):




ప్రఖ్యాత గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి), హైదరాబాద్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనోత్సాహంగా నిర్వహించారు. విద్యా, పరిశోధన మరియు దైనందిన జీవితంలో గణితశాస్త్ర ప్రాధాన్యతను విద్యార్థుల కు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా, వెల్లోర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , వెల్లోర్ స్కూల్ ఆఫ్ మ్యాథమెటిక్స్కు చెందిన డా. టి. ఫణీంద్ర గారు "గణితశాస్త్ర అనువర్తనాలు" అనే అంశంపై విశిష్ట అతిథి ఉపన్యాసాన్ని అందించారు. తన ప్రసంగంలో ఆయన శాస్త్రం, ఇంజనీరింగ్, సాంకేతిక విజ్ఞానం, డేటా అనలిటిక్స్ మరియు రోజువారీ నిర్ణయాలలో గణితశాస్త్రం కీలక పాత్రను స్పష్టంగా వివరించారు. ఈ ఉపన్యాసం విద్యార్థులను గణితాన్ని ఆవిష్కరణలు మరియు సమస్యల పరిష్కారానికి శక్తివంతమైన సాధనంగా చూడడానికి ప్రేరేపించింది. ఈ సందర్భంగా సిబిఐటి ప్రిన్సిపాల్ డా. సి. వి. నరసింహులు గారికి గణిత విభాగం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అకడమిక్ ప్రతిభను మరియు మేధో కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ఆయన అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన గణిత విభాగాధిపతి డా. స్వాత్మా రామ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల్లో గణిత అభ్యాసాన్ని బలోపేతం చేయడంలో ఆమె అంకితభావం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు తన విలువైన సహకారం అందించిన ప్రొఫెసర్ శ్రీనివాస్ శర్మ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అలాగే, సమర్థవంతమైన ప్రణాళిక, సమన్వయం మరియు ప్రోత్సాహంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. మమతా ఠాకూర్ గారికి గణిత విభాగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ వేడుకను మరింత అర్థవంతంగా మరియు స్మరణీయంగా సిబిఐటి రామానుజన్ మ్యాథ్ క్లబ్ విద్యార్థుల చురుకైన పాల్గొనడం, జట్టు స్ఫూర్తి అభినందనీయమని పేర్కొన్నారు. సిబిఐటిలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుక విజ్ఞానవంతంగా, ప్రేరణాత్మకంగా కొనసాగి, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందిస్తూ భవిష్యత్ ఆవిష్కర్తలను తీర్చిదిద్దడంలో గణితశాస్త్ర ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పింది.

## ఎన్ టి పి సి ఇందిరమ్మ కాలనీ లో పేద కుటుంబానికి బీఆర్ఎస్

**పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత**

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



ఆపదలో ఉన్నవారికి తాను ఉన్న అంటూ భరోసా కల్పిస్తూ, నిత్యం రామగుండం ప్రజల కష్ట,సుఖాలలో తోడుగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి, స్థానిక ఎన్టిపిసి ఒకటో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నెట్టేరి లక్ష్మి,కుమారులు సాయి, నాగరాజు లకు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం అందించడం జరిగినది.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ నెట్టేరి స్వర్ణ రాజ్ మృతి చెందడం ఎంతో భాదాకరమణి,పెద్ద దిక్కుని కోల్పోయిన కుటుంబానికి ఎల్లావేళల అందుబాటులో ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఎన్.వి రమణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా,యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ,దుర్గ ప్రసాద్, ఇదునూరి శంకర్,తన్నీరు రాకేష్,నడిపల్లి సాయి, కొండ సురేష్,కవిత రెడ్డి, తిరుమల ఉమాదేవి సౌజన్య రాణి దేవసహాయం దుర్గ, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామ సర్పంచు శంకరు ను సన్మానించిన గద్వాల ఎర్రమట్టి వీధి బోయ పాలెం నర్సింలు ఫ్యామిలీ

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :



అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామ నూతన సర్పంచ్ గా శంకర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన శంకరును గద్వాల పట్టణ ఎర్రమట్టి వీధి బోయపాలెం నర్సింలు,రాజు ఫ్యామిలీ నూతన సర్పంచ్ శంకర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# పుట్టిన ఊరు ఋణం తీర్చుకుంటా అరిగే ధర్మతేజ సర్పంచ్ బీర్కూర్




బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామ సర్పంచ్ గా అధికారుల,గ్రామస్థుల సమక్షం లో గ్రామ సర్పంచ్ గా అరిగే ధర్మతేజ సోమవారం రోజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రతెక్క అధికారి తహసిల్దార్ భుజంగరావు సర్పంచ్ అరిగే ధర్మతేజ,ఉపసర్పంచ్ కులకర్ణి పరమేష్ పంతులు 14 మంది వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ ఆవరణ లో ప్రమాణస్వీకారం చేపించారు జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ చిన్న వయసులో నాకు సర్పంచ్ గా




ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేశారు. గ్రామ పెద్దల సహకారం తో గ్రామాన్ని మరింత అభివృధి చేసి పుట్టిన ఊరు ఋణం తీర్చుకుంటానని తెలియజేశారు.

# సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన బోయిని శంకర్



బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

కామారెడ్డి జిల్లా దామరంచ గ్రామ సర్పంచ్ గా అధికారుల,గ్రామస్థుల సమక్షం లో గ్రామ సర్పంచ్ గా బోయిని శంకర్ సోమవారం రోజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ అధికారి సర్పంచ్ బోయిని శంకర్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ ఆవరణ లో ప్రమాణస్వీకారం చేపించారు జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బోయిన శంకర్ మాట్లాడుతూ నాకు సర్పంచ్ గా ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేశారు. గ్రామ పెద్దల సహకారం తో గ్రామాన్ని మరింత అభివృధి చేస్తానని తెలిపారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్


రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కాకా వెంకటస్వామి 11వ వర్ధంతి సందర్భంగా జియం ఆఫీస్ వద్ద గల కాకా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అణ గారిన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ఎంతో మంది నిరుపేదలకు గూడు కల్పించిన తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ కేంద్ర మంత్రి మరియు పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు కీ.శే. కాకా వెంకటస్వామి గారు ప్రజాహిత సేవలతో చిరస్థాయి గా నిలిచిపోయారని అన్నారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా వారికి హృదయ పూర్వక నివాళులు అర్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్లు వార్డు మెంబర్లు.

ములుగు జిల్లా ప్రతినిధి నారాయణమూర్తి(శుభోదయం న్యూస్):




తెలంగాణ గ్రామాలలో పాలకవర్గాలు కొత్తగా కొలువు తీరాయి. పంచాయతీ రాజ్ చట్టం 2018ప్రకారం ప్రభుత్వ అధికారుల చేత సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు.గ్రామ పంచాయతీల గడువు ముగిసి రెండు ఏండ్లు దాటిపోయి కొన్ని కారణాల వలన ఎన్నికలు ఆలస్యం అవ్వడంతో ఇన్నినాళ్ళు గ్రామాలలో సెక్రటరీ బాధ్యతలు తీసుకొని అధికారుల పర్యవేక్షణలో పాల న సాగినది. ఇప్పుడు స్థానిక ఎన్నికలు జరిగి వెంటనే ఫలితాలు ఎలువడటం, 31 జిల్లాలలోని 564 మండలాలలో 12,728 పంచాయతీలు,1,12,242 వార్డులకు ఎన్నికలు జరిగి నూతనంగా సర్పంచులు, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. డిసెంబర్ 22,2025 సోమవారం ఉదయం10:30 గంటల నుండి 12,702 గ్రామపంచాయతీలు ప్రమాణస్వీకారం చేశాయి. గ్రామపంచాయతీ కార్యాలయాలు కొత్త కలను సంతరించుకు న్నాయి. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే సర్పంచ్ అధ్యక్షతన తొలి సమావేశాలు జరిపారు తమకు ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ గా పద్మ జగన్ ప్రమాణ స్వీకరణ

పాపన్నపేట, ప్రతినిధి రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా కుమ్మరి పద్మ జగన్ సోమవారం ప్రమాణ స్వీకరణ చేశారు.10 మంది వార్డు సభ్యులు,ఉపసర్పంచ్ గా వంకిడి రాము ప్రమాణ స్వీకరణ చేశారు.గ్రామ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ పద్మ జగన్ మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అధికారిణి భూజాత తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

## సర్పంచ్ గా శ్రీధర్ ప్రమాణ స్వీకారం

పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



కుర్తివాడ గ్రామ సర్పంచ్ గా చెట్టుకింది శ్రీధర్,ఉప సర్పంచ్ గా అనిల్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. 10 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ శ్రీధర్ మాట్లాడుతూ .. కుర్తివాడ గ్రామభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అధికారులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

## పాపన్నపేట సర్పంచ్ గా పావని నరేందర్ ప్రమాణ స్వీకారం

పాపన్నపేట, మండలం రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం):



పాపన్నపేట గ్రామ సర్పంచ్ గా లింగంపేట పావని నరేందర్ గౌడ్,ఉప సర్పంచ్ గా సద్దాంహుస్సేన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. 14 మంది వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ .. పాపన్నపేట గ్రామభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపిడీఓ విష్ణువర్ధన్,డిఎల్ పివో సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

## సర్పంచ్ గా పద్మ జగన్ ప్రమాణ స్వీకరణ

పాపన్నపేట, ప్రతినిధి రిపోర్టర్ ఎం రవీందర్(శుభోదయం న్యూస్):



కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా కుమ్మరి పద్మ జగన్ సోమవారం ప్రమాణ స్వీకరణ చేశారు.10 మంది వార్డు సభ్యులు,ఉపసర్పంచ్ గా వంకిడి రాము ప్రమాణ స్వీకరణ చేశారు.గ్రామ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ పద్మ జగన్ మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అధికారిణి భూజాత తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

